RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 21 జూన్ 2025

# జూలై 5 6 తేదీలలో జరుగు

# బి కే ఎం యు జిల్లా మాసభల కరపత్రం విడుదల



**షాద్నగర్ నేటి సత్యం న్యూస్ జూన్ 20**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా మహాసభలను జూలై 5 6 తేదీలలో జరపతలపెట్టాము జయప్రదం చేయగలరని సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జే అంజయ్య బుద్దుల జంగయ్యలు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మా సభలకు సంబంధించిన కరపత్రాన్ని బ్లాక్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేశి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా హైదరాబాదుకు కూతబెట్టి దూరంలో ఉన్నదని కానీ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన గ్రామీణ ప్రాంత పేద ప్రజల బ్రతుకులు మాత్రం మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పట్టణీకరణ నేపథ్యంలో షాద్నగర్ చేవెళ్ల శంషాబాద్ ఇబ్రహీంపట్నం పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని గ్రామాలన్నిటిని కూడా మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకు వస్తున్నారు కానీ మున్సిపాలిలో కలిసిన గ్రామాలలో ఉపాధి లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు మున్సిపాలిటీలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు గ్రామాలలో రోజురోజుకు వ్యవసాయం తగ్గుముఖం పడుతుందని ముఖ్యంగా పట్టణ ప్రాంతాల చుట్టూరా వేలాది ఎకరాలను వెంచర్లు చేసి ప్లాట్లు పామ్ హౌజ్ లఅభివృద్ధి జరుగుతున్న ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామాలలో పొలాలు అమ్ముకున్న సన్నా చిన్నకారు రైతులు వ్యవసాయ కార్మికులు పట్టణాలలో కొంతమేర ఇండ్లు కట్టుకున్న పనులు దొరకక దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారని అందుకని పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు ప్రారంభించి అందరికి ఉపాధి కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ సందర్భంగా ఫరూక్నగర్ బి కే ఎం యు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఎం రాములు ప్రధాన కార్యదర్శిగా కె రాజు నాయక్ ఉపాధ్యక్షులుగా జి జంగయ్య పి శంకర్ కార్యదర్శులుగా కే రాములు గౌడ్ చి చెన్నయ్య కోశాధికారిగా పైకి రమేష్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు స్వరూప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పాలస్తీనకు సంఘీభావంగా నిలబడాలి




## ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

## ప్రపంచ శాంతిని కాపాడాలి

**హైదరాబాద్. నేటి సత్యం. జూన్ 20** యాప్ సో. రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే వి ఎల్ పిలుపుపాలసీన ఇరాన్ దేశాలపై చేస్తున్న దాడులను యుద్ధాలను ఒకరేయిన్ రష్యాల మధ్య జరుగుతున్నటువంటి యుద్ధాన్ని సామ్రాజ్యవాద యుద్ధం మాత దేశాలు వెంటనే ఆపాలని ప్రపంచ శాంతిని కాపాడాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ ఐక్యరాజ్యసమితిని సమితిని కోరారు.కొన్ని దశాబ్దాలుగా ఇప్పటికే ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల వలన పాలస్తీనా వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిందని చిన్నారుల భవిష్యత్తును చిదివేసిందని, విద్యాలయాలు వైద్యశాలలో పరిశ్రమలు అన్ని దెబ్బతిన్నాయని ప్రాణ నష్టం విపరీతంగా జరిగిందని అన్నారు పైగా ఇటీవల ఇరాన్ పై కూడా ఇజ్రాయిల్ రుచుకుపడుతుందని కేపీఎల్ తెలియజేశారు ఈ యుద్ధాలు ఎవరు చేసినా దేశాలు విధ్వంసమతాయని ప్రజలు నాగరికత బూడిద పాలవుతుందని భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకే యుద్ధాలు నువ్వు వెంటనే ఆపాలని ప్రపంచ శాంతిని కాపాడాలని రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేపీఎల్ కోరారు.

అఖిలభారత సంఘీభావ సంఘం కమిటీ పిలుపు మేరకు అనగా 2025 శుక్రవారం రంగారెడ్డి జిల్లా కోర్టులో ఐ షో ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు గౌన్లు ధరించి ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా, పాలసీనాకు సంఘీభావంగా అడ్వకేట్స్ ఫర్ పీస్ అంటూ ప్రపంచ శాంతి వర్ధిల్లాలంటూ యుద్ధం వద్దు మానవ ప్రగతి కావాలి అంటూ ప్రదర్శన నిర్వహించారు అనంతరం కోర్టు బయటి గేటు ద్వారం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా కోర్టు బారసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మేధావులంతా యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కొరకు నిలబడాలన్నారు. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బాసెట్టి కార్తీక్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలకు న్యాయం జరగాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం నాయకులు, రమణారావు, విష్ణువర్ధన్ రెడ్డి ,శాంతి సంఘం నాయకులు డి .శ్రీనివాస్ బి. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రపంచ ప్రజల జీవితాలను కాపాడాలన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కిషోర్ , ప్రముఖ న్యాయవాదులు కే .వీరబాబు, జూపల్లి కృష్ణారావు నల్లబోతు సత్యనారాయణ రెడ్డి ,జీవన్, నిర్మల, జ్యోతి ,కర్ణం ప్రశాంత్, నారాయణ ,వేణుగోపాల్ రెడ్డి , తదితరులు పాల్గొని యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి ఉద్యమం బలోపేతం కావాలని మాట్లాడారు.

## ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను

## అమలు చేయాలి పాలమాకుల జంగయ్య







**నేటి సత్యం శంకరపల్లి. జూన్ 20** భారత కమ్యూనిస్టు పార్టీ 12వ మహాసభ శంకర్ పల్లి మండల కేంద్రంలోని బి వి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ మండల కార్యదర్శి పి సుధీర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నార మరో ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల సిపిఐ సీనియర్ నాయకుడు ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షుడు
భాను సుభాన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై తీవ్రంగా విమర్శించారు ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన వాగ్దానాలు ఉద్యోగాలు సిస్ బ్యాంకు లోని ఉన్న ఖాతాలోపు పేద ప్రజలకు 15 లక్షల రూపాయలు ఇప్పిస్తా నని చెప్పిన వాగ్దానాలు అమలుపరచలేదని మోడీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని పార్లమెంట్లో రైతులకు ఇచ్చిన నల్ల చట్టాల పైన మాట తప్పిందని వారి పేర్కొన్నారు మావోయిస్టుల పైన జరుపుతున్న ధమనకాండలో తక్షణమే ఆపాలని వారితో శాంతి చర్చ జరపాలని వారు కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని డబుల్ బెడ్ రూములు ఇండ్ల స్థలాలు రైతుబంధులు తక్షణమే చెల్లించాలని వారు కోరారు గత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అవలంబిస్తే రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాడుతామని వారు హెచ్చరించారు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం కే రామస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన వరకు పోరాడతామని శంకర్పల్లి మండల కేంద్రంలో గత ప్రభుత్వాలు పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన పొజిషన్ చూపించలేదని తక్షణమే వారి సర్టిఫికెట్లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఈ సందర్భంగా వారి కోరారు ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ పాల్గొన్నారసభ్యుడు ఎం ప్రభు లింగం సిపిఐ సీనియర్%ఖు% నాయకుడు ప్రజానాట్యమండలి గౌర0వాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి సిపిఐ గ్రామ శాఖల కార్యదర్శి

## జానకి ఎంక్లేవ్ పార్క్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన:

## GHMC ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి

**ఎల్బీనగర్:జూన్ 20నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:**
ఎల్బీనగర్ లింగోజిగూడ డివిజన్ పరిధిలో జానకి ఎంక్లేవ్ పార్క్ పునర్నిర్మాణ పనులను %+ఎవీజ% ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...11 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి(యు బి డి మేనేజర్), బి.జీవన్ కాలనీ అధ్యక్షులు, కె.వెంకటయ్య, జి. మల్లిఖార్జున్ ఉపాధ్యక్షులు, ఎస్. చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి, జూలూరి శ్రీనివాస్, కోశాధికారి తో పాటు కాలనీ సభ్యులు ఎం. లక్ష్మా రెడ్డి, జే. ఈశ్వరయ్య, మురళీధర్, సురేంద్రకుమార్, దామోదర్ రెడ్డి నాయకులు పలుసం శ్రీధర్ గౌడ, కందికంటి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, వెంకట్ రెడ్డి, నరేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే కొల్లాపూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు....



కొల్లాపూర్, జూన్ 20 (నేటి సత్యం ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని కొల్లాపూర్ పట్టణం లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రాంగణం లో నేడు( 21.06.2025) శనివారం నాడు ఉదయం 7.00 గంటల నుండి "న్యాయ విజ్ఞాన సదస్సు" ను
దమ్ము ఉపనిషధ్వాణి, చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంఘం, కొల్లాపూర్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్ మండల న్యాయ సేవా అధికార సంఘం, కొల్లాపూర్ లోక్ అదాలత్ సిబ్బంది భోగ హరికృష్ణ తెలియజేశారు.

న్యాయ విజ్ఞాన సదస్సు అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కోర్టు ఆవరణలో యోగా దినోత్సవం కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోర్టు సిబ్బంది తెలియజేశారు.

## మృతునికి నివాళులు అర్పించి, ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి.



**కొల్లాపూర్, జూన్ 20 ( నేటి సత్యం ప్రతినిధి)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పానుగల్ మండల కేంద్రానికి చెందిన ఆది కరుణాకర్(36) గురువారం మహబూబ్ నగర్ హాస్పిటల్ లో గుండెపోటుతో మరణించారు.

మృతుని అంత్యక్రియలు శుక్రవారం రోజు పానగల్ మండలము లో జరుగుతున్న విషయం ను పాన్ గల్ మండల మాజీ ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి తెలుసుకొని మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి మనోధైరం ను కల్పిస్తూ 10,000పది వేల రూపాయలు ఆర్థిక సహాయం ను అందజేశారు.
ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తో పాటు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య నాయుడు,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, బాలరాజు గౌడ్, ప్యాట బాలరాజు, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వం లు నిర్లక్ష్యం చేశాయి..



కొల్లాపూర్, జూన్ 20 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి.మల్లిఖార్జున సాగర్)పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను సకాలం లో పూర్తి చేయడం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాలను వహించాయని ఆల్ ఇండియా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ విమర్శించారు.

తెలంగాణ లోని ప్రాజెక్టుల స్థితిగతులపై, అసంపూర్తి ప్రాజెక్టుల సత్వర నిర్మాణము అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వాలతో పోరాడేందుకు సీపీఎం పార్టీ కార్యాచరణ పథకాలను రూపొందిస్తుందని అందులో భాగం గా రైతు సంఘం నాయకులు శుక్రవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సందర్శించి క్షేత్రస్థాయి లో పరిశీలించారు.

ఈ సందర్భం గా రైతు సంఘం నాయకులు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లోని బాహుబలి పంపింగ్ మోటార్లను, అలాగే కృష్ణానది నుండి నీటి పంపింగ్ సర్జిపుల్ నిర్మాణాలను రైతు సంఘం నాయకులు క్షేత్రస్థాయి లో పరిశీలించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణాల గురించి, అసంపూర్తి నిర్మాణాల గురించి సంబంధిత అధికారులను రైతు సంఘం నాయకులు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భం గా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కరువు జిల్లా గా వలసల జిల్లా గా పేరు పొందిన పాలమూరు జిల్లాను కృష్ణానది నీటి తో బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి, తాగునీటి అవసరాలు తీర్చడానికి చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను కేంద్ర ప్రభుత్వం, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పూర్తి నిర్లక్ష్యాలు చేశాయని ఆనాటి ఆ ప్రభుత్వాల పాలకుల నిర్లక్ష్యాలే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శాపాలై నేటి కీ పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయి అని, ప్రాజెక్టు నిర్మాణ వ్యవం అంచనాలు పెరిగిపోయి తడిసి మోపెడవుతున్నాయని రైతు సంఘం నాయకులు అన్నారు.

పాలమూరు జిల్లా లోని ఏదో ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హెూదా ను కల్పించాలని గతం లో ఎన్నో పర్యాయాలు రైతు సంఘం నాయకులు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వాలు పట్టించు కో(వడం) లేదని వారు విమర్శించారు.

ఇప్పటికైనా అసంపూర్తి గా ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను ప్రభుత్వాలు త్వరితగతిన నిర్మించి పూర్తి చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ను కల్పించాలని రైతు సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

